# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

సోమవారం 11 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 11, 2023

SANGAREDDY

పేజీలు : 8 PAGES


సిద్దిపేట జిల్లాలో

1.08 లక్షల ఎకరాల్లో పత్తిసాగు

22 సీసీఐ కేంద్రాల్లో

1.65లక్షల క్వింటాళ్ల పత్తి కొనుగోలు

ప్రభుత్వ మద్దతు ధర రూ.7020

గజ్వేల్ పరిధిలో ఆరు సీసీఐ కేంద్రాలు ఏర్పాటు

సీసీఐ కేంద్రాల్లో మద్దతు ధర దక్కక రైతుల ఇక్కట్లు

వ్యాపారుల వైపు మొగ్గుచూపుతున్న కర్షకులు

5

## తెల్లబంగారం..

# కొనుగోళ్ల జోరు





పత్తి తీస్తున్న కూలీలు (ఫైల్)

**తెల్ల బంగారంగా** పిలువబడే పత్తి కొనుగోళ్లు సిద్దిపేట జిల్లాలో జోరుగా కొనసాగుతున్నాయి. దళారుల బారిన పడి పత్తి రైతులు మోసపోకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 22 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సేకరిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే కనీస మద్దతు ధర పెరిగింది. గతేడాది క్వింటాల్ పత్తికి రూ.6300 మద్దతు ధర ఉండగా, ఈ ఏడాది రూ.7020గా నిర్ణయించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో తేమ పేరుతో కోత విధిస్తుండడంతో రైతులకు మద్దతు ధర దక్కడం లేదు. మరోవైపు వ్యాపారులు రూ.6400 నుంచి రూ.6700 వరకు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో 1.65 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. జిల్లాలో ఈ ఏడాది 1.08 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైంది. **- గజ్వేల్, డిసెంబర్ 10**



గజ్వేల్‌లోని జిన్నింగ్ మిల్లులో పత్తిని పరిశీలిస్తున్న మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ (ఫైల్)

## ఆరుమాసాల్లో ఆరు గ్యారంటీలు అమలు

వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

జోగిపేటలో మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పథకాలు ప్రారంభం

8



సంగారెడ్డి జిల్లా జోగిపేటలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

ఆరుమాసాల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పథకాలను ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి కొద్ది దూరం బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి చార్జీలు లేకుండా మహిళలు రాష్ట్రమంతా బస్సుల్లో ప్రయాణించవచ్చని చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షల వరకు పెంచామని, ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందుతుందన్నారు. **- అందోల్, డిసెంబర్ 10**

## ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్ ప్రభుత్వ జిల్లా దవాఖానలో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

8

గజ్వేల్‌లో ఆరోగ్యశ్రీ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్



## ప్రొటోకాల్ పాటించకపోవడం.. దురదృష్టకరం

బీఆర్ఎస్ పాలనలో అన్ని పార్టీల నాయకులను ప్రొటోకాల్ ప్రకారం గౌరవించుకున్నాం

శాసనసభ స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తా

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

8



నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

## పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

ఆరోగ్యశ్రీ పథకంపై విస్తృత ప్రచారం చేయాలి

జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



2

జహీరాబాద్‌లో ఆరోగ్య శ్రీ పథకం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## రూ.100 కోట్లతో ఐదు రిజర్వాయర్లు నిర్మించాం

ప్రణాళికా బద్ధంగా పనులు పూర్తి

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్‌లో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ప్రారంభం

2

## ప్రతి ఇంటికీ రక్షిత నీరు



అమీన్‌పూర్: మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి